కామెడీ కథ

గంటి రమాదేవి

**"టక్...టక్...టక్..."**

**ఆ ఇద్దరూ, ఒకళ్ల మొఖం ఒకళ్లు చూసుకున్నారు.**
**"ఈ టైములో ఎవరై ఉంటారబ్బా?" ప్రశ్నించాడు భర్త.**
**"బయటకు వెళ్లి చూడరాదూ?" గద్దించింది భార్య.**
**భర్త బయటకి వచ్చాడు.**

# పిల్లాపురుగులు

ఎదురుగా కూతురు. పెళ్లయి మూడు వారాలు కాలేదు.

కొత్త పెళ్లికూతురు...వచ్చేసింది.

''నాన్నా!'' అని ఏడుస్తూ తండ్రిమీద వరిగిపోయింది, కొ.పె.కూ. వెనకాలే వచ్చిన భార్య కూతురుని చూసి అదిరిపడి అంది.

''వేళకాని వేళ ఈ రావడమేమిటమ్మా?... ఒక్కదానివే వచ్చావా?... అల్లుడుగారేరీ?''

తండ్రిని వదిలి కూతురు తల్లిని గట్టిగా పట్టుకుని ఏడ్చేసింది.

''అమ్మా! నేనక్కడ ఒక్క క్షణం కూడా ఉండలేనమ్మా...అందుకే ఆయనకీ అత్తగారికీ చెప్పకుండా వచ్చేసానమ్మా''

పక్కింటి పిన్నిగారూ, ఇల్లులేని తాతగారూ, బామ్మగారూ బిలబిలమంటూ వచ్చేశారు.

తాతగారు దగ్గుకుంటూ అన్నారు... ''పట్టపగలు పకీరు గాడి శివాలని... ఏంటమ్మా ఈ గొడవ?''

కొత్త పెళ్లికూతురు తాతగారికేసి తిరిగింది.. ''తాతా? అక్కడ ఉండలేక వచ్చేశాను'' కంట్లో నీరు సుళ్లు తిరుగుతూనే ఉన్నాయి...ఇంకా...

పక్కింటి పిన్నిగారు తగులుకుంది.

''నేను చెబుతూనే ఉన్నా. మనం కరీంనగరం జిల్లావాళ్లం... వాళ్లు కాకినాడ జిల్లా వాళ్లు... మనకీ వాళ్లకీ కుదరదని గబ్బిలాలకు చెప్పినట్టు చెబుతూనే ఉన్నా. అయిందిగా! అనుభవించండి. నిద్ర పాడుచేశారు?''

''సర్లేనమ్మా... మన కరీం నగర్ జిల్లాలో చేసిన సంబంధాలేవన్నా బాగున్నాయా... కాకినాడ జిల్లా వాళ్లు మన పిల్లని ఎలా ఏడిపించారో ఇచారించి పిల్ల కాపరం నిలబెట్టాలి గానీ'' తాత అన్నాడు.



''ఆ... పిల్ల సుఖ పడుతుందనీ..మంచి మంచి ఫ్లాట్లలో ఉంటుందని బోలెడు చక్కటి తిండి అని... ఇదనీ...అదనీ ఊదరగొట్టి చేసింది నువ్వు కాదూ.''

రాత్రి పదకొండు. ఊరంతా నిశ్శబ్దంగా ఉంది.

అందరూ సమావేశమయ్యారు...కొత్త పెళ్లి కూతురు, తల్లీ, తండ్రీ తాత బామ్మ పక్కింటి

''నిజమేనమ్మా... కరీంనగర్ జిల్లా అయితేనేం కాకినాడ అయితేనేం అనుకున్నాను. కాకినాడ జిల్లా పేరు అదేదో ఉందనీ అబ్బాయి చెప్పినప్పుడు చూశాను. అబ్బాయికి అందం, అణకువ అన్నీ ఉన్నాయి. అంచనాలు తప్పాయన్న మాట''

''అంచనో, వంచనో...ఎండా, వెలుతురూ మరీ ఎక్కువగా ఉన్నాయి. రాత్రి చల్లబాటు వేళ కలుసుకుందాం?...పిల్ల ఎండలో వచ్చింది. లోపలకి తీసుకెళ్లి ఏమయినా తినిపించి నిద్రపుచ్చు. రాత్రి కలుసుకుందాం'' అంటూ విసవిసా వెళ్లిపోయింది లోపలికి కళ్లు చికిలించుకుంటూ, ప.పి.గారు.

★★★

పిన్నిగారు... పనీపాటా లేని పిల్లకాయలు.

''చెప్పవే తల్లీ ఆ కాకినాడ వాళ్లు, మన కరీంనగర్ పిల్లిని పెట్టిన కష్టాలు?'' పిన్నిగారు ప్రారంభించింది.

''పిన్నీ...'' అని భోరుమని ఏడ్చి చెప్పడం ప్రారంభించింది కొ.పె.కూ.

''వాళ్లకసలు నాగరికత లేదు... ఇల్లంతా పాలరాయి... తెల్లగా మిలమిల మెరుస్తూ.''

''ఛీ పాడు పాలరాతి ఇల్లా? అందుకే ఆ జిల్లా వాళ్లతో మనకు సంబంధం వద్దని.. ఇంతకీ నీ మగడేమంటాడు?''

''తను చిన్నప్పటి నుంచి దీనికి అలవాటు పడ్డాక... తనేం చెయ్యలేనన్నాడు?''

''అంత మాటన్నాడా?... అందుకే ఆ జిల్లా...''

ప.పి. మాటలు కట్. ధగ్గే తాత అన్నాడు...

''ఇంకేమి కష్టాలో చెప్పు తల్లీ''

''ప్రతీ రోజూ వాళ్ల పనిమనిషి డెట్టాల్‌తో వంటిల్లంతా తుడుస్తుంది.''

''యాక్... యాక్... డెట్టాల్‌తోనా?'' పిల్లా, మేకా ముక్కులు మూసుకుని ముఖాలు అసహ్యంగా పెట్టారు!

''ఆ... తర్వాత...'' కొ.పె.కూ తల్లి కోపంగా, ముక్కులు పొంగించి అరిచింది.

''శుభ్రంగా స్టెయిన్‌లెస్ స్టీలు పళ్లేలలో ఉన్న పదార్థాలు తింటారు మా అత్తగారు వాళ్లు... వాళ్లకి అసహ్యమే లేదు''

''ఛి... ఛీ... ఎడ్డి మనుషులు... ఎడ్డి మనుషులాని... తెల్ల తెప్పుల్లాంటి ఆ పళ్లాలెలా నచ్చాయి వాళ్లకి. కాకినాడ పీనుగులకు ఇచ్చే ముందు, కడప, కర్నూలు సంబంధాలు ఎన్ని వచ్చాయో? అవేవీ వద్దని, వీళ్ల పాల పడ్డాం.''

''అసలు విషయం వింటే మీరందరూ గుండెలు బాదుకుంటారు?''

''ఏమిటమ్మలూ అవి?'' ఆత్రంగా అడిగింది ప.పిన్నిగారు.

''ఆకలేసి కడుపారా తిందామని కూచుంటే ఆ పైన ఎ.కె.47 ఎక్కుపెట్టినట్టు, 'హిట్' అనే డబ్బా కనిపిస్తుంది. అది కొడితే ప్రాణం క్షణంలో పోతుందట.''

''అయ్యో! అయ్యో! నీకు అన్యాయం చేశానే? ఆ జిల్లా ఏట్లో కలిసి పోను... ఇంకా...''

''అమ్మా... మనం ఎంచక్కా ఈ కిచెన్లో, కాబినెట్లల్లో కాపురం ఉంటున్నామా?... చీకటి... చీకటి.. సువాసనగా ముక్కు కంపు వాసన... మనశ్శాంతిగా తినడానికి వీలుగా మూలలు... స్వేచ్ఛగా తిరగడానికి ఒక కాబినెట్ నుంచి ఇంకో కాబినెట్‌కు దార్లు... ఎప్పుడూ డెట్టాల్ మాటే లేని వంటిళ్లు... అక్కడివాళ్లు ఎక్కువ సేపు వంటింట్లో ఉంటారమ్మా... అన్నట్టు ఇంకో ఘోరం జరుగుతోందమ్మా''

''ఏమిటి తల్లీ అది?'' అంతవరకు నోరుమూసుకున్న బామ్మగారు, కన్నీళ్లు తుడుచుకుంటూ.

''అదే బామ్మా... ఈ కిచెన్ కేబినెట్లో మనలాటి వాళ్లు సుఖంగా ఉన్నామని ఆ మనిషాధములకు కళ్లు కుట్టాయి. అంతే... పైనా, కిందా, వేలు ఖర్చుపెట్టి కిచెన్ కాబినెట్లు కట్టారా? వాటిల్లో మనమూ, మన పిల్లలు హాయిగా ఉన్నామా? అవన్నీ విరగ్గొట్టి...''

''ఇల్లూ వాకిలీ లేకుండా చేస్తారా? మన జాతికి? అడిగే వాళ్లే లేరా? ఎంత అన్యాయం? మన వాళ్లకి ఏళ్ల తరబడి జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించే వారే లేరా?... ఇలా కిచెన్ కాబినెట్లు తొలగించి లోకంలో చీకటి లేకుండా చేసే ఈ మనుషులని...'' ఆవేశంగా ఊగిపోతూ ఒక యువ బొద్దింక అరుస్తోంది.

''నువ్వు ఆవేశపడకు అబ్బాయి. మనం చిరంజీవులం. మనని ఏ శక్తి జయించలేదు. తాత్కాలిక విజయాలు చూసుకుని మురిసి పోతున్నారు'' ద.తా. బొద్దింక అనునయంగా ఉంది.

''అది సరే! మనం ఇప్పుడేం చేయాలి? ఈ అన్యాయానికి మన కరీంనగర్ పిల్లిని గురిచేసిన ఆ జిల్లా వాళ్లకి గుణపాఠం నేర్పాలి. వీలయితే రంగారెడ్డి- వరంగల్లు, ఆదిలాబాద్ జిల్లాల వారిగా మన బలగాలని సమీకరించాలి... కాకినాడ వాళ్లకు బుద్ధి చెప్పాలి''

యువ బొద్దింక మాటలకు అడ్డుపడుతూ భీష్మాచార్య లాటి ద.తా. బొద్దింక అన్నారు.

''మనలో మనకు తగవులెందుకు? ఏ జిల్లా వాళ్లయితేనేం.. మనం ఉండేదీ చల్లని, చీకటి మూలల్లో... ఎంతో రుచికరమైన పాచిపోయిన పదార్థాలు తింటూ సుఖంగా జీవించాం ఇన్నాళ్లూ.. ఇప్పుడు కాకినాడ వాళ్లు మాత్రం ఏం చేస్తారు? వాళ్లకి మాత్రం వెలుతురూ, పాలరాయి వంటిళ్లూ, డెట్టాళ్లూ ఇష్టమా? వాళ్ల మీద యుద్ధం చేస్తే ఏమి వస్తుంది?''

''ఈ తాతకి రక్తం చల్లబడింది.. యుద్ధానికి శక్తి లేదు. మిగిలిన వాళ్లు వాజమ్మలే. మనం మనం వాళ్లనే కొట్టాలి. ప్రతీ జిల్లా బొద్దింకలూ ఇంకో జిల్లా మీద యుద్ధం ప్రకటించాలి.. అందుకనేగా, మనని అందరూ... 'జిల్లా పురుగులు' అనేది.''

''టక్...'' లైటు వెలిగింది కిచెన్లో.

జిల్లా పురుగులన్నీ పారిపోయి చెక్కసందుల్లోంచి బిక్కుబిక్కుమంటూ చూస్తున్నాయి.

''ఈ జిల్లా పురుగులు ఎక్కువయ్యాయి.. ఏదో ఒకటి చెయ్యాలి''

అనుకుంటూ లైటు ఆర్పి వెళ్లిపోయింది ఆ ఇంటి ఇల్లాలు.

మళ్లీ బిలబిలా బయటకి వచ్చాయి... ''ఆ జిల్లా వాళ్లకే కాదు.. మనకీ వచ్చేటట్టుంది ముప్పు... ఇదో కొత్త ముప్పు...'' అని తలలు పట్టుకు కూచున్నాయి 'జిల్లా పురుగులు'

❀

## డ్రెస్సింగ్ సెన్స్

**ఎవరినీ ఎలా బట్టలు పడేయాలో తారలకి బాగా తెలుసు. సెలీనాజైట్లీ ఈ విషయంలో మిగతా వారికంటే చాలా ముందుంటుంది. ఎందుకంటే ఆమె వేసుకునే డ్రెస్‌లు ఎప్పటికప్పుడు వెరైటీగా ఉంటాయి. 'ఇప్పుడు సినిమా హీరోయిన్స్ సతీసావిత్రిలా ఉండాలనుకుంటే వారు పొరపడినట్లే. జనం ఇలాంటివారిని హర్షించరు. జనానికి వినోదం కావాలి. మన బాడీ లాంగ్వేజ్ జనానికి అర్థంకావాలి' అంటోంది సెలీనా. సెక్సువాలిటీ అనేది మన సంస్కృతిలో ఎప్పుడో భాగమైపోయిందంటోంది కూడా.**

